క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం


శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం కిష్టారం పంచాయతీ పరిధి అంబేద్కర్‌నగర్‌లో శుక్రవారం సింగరేణి ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కిష్టారం ఓసీ పీఓ ఎం.వీ.నర్సింహారావు, గ్రామ కార్యదర్శి రమణ, వైద్యులు శిరీష, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.50వేల విరాళం

తల్లాడ: మండలంలోని గొల్లగూడెంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి సందర్భంగా నిర్వహించే అన్నదానానికి మాజీ సర్పంచ్ నారపోగు వెంకటేశ్వరరావు శుక్రవారం రూ.50 వేల విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మాలధారుల ఇరుముడి అన్నదానం చేయడం అదృష్టమని చెప్పగా.. పలువురు ఆయనను అభినందించారు.

పేదలకు అండగా ఎర్రజెండా


బోనకల్‌లో సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

బోనకల్: పేదలు, కష్టజీవులకు అండగా వారి సమస్యలు పరిష్కారానికి పోరాడుతున్నామని సీపీఐ మండల కార్యదర్శి చయంగల ఆనందరావు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పార్టీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, సాగు, తాగునీరు, పంటలకు గిట్టుబాటు ధరల కోసం పోరాడి సాధించిన కమ్యూనిస్టులదని తెలిపారు. నాయకులు ఆకెన పవన్, జయరాజు, వెంకటేశ్వర్లు, తమ్మారపు దుర్గ, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత


నగదు అందజేస్తున్న సంఘం నాయకులు

బోనకల్: మండలంలోని రావినూతలకు చెందిన చేడె నాగేశ్వరరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన చికిత్సకు రూ.4లక్షల మేర కావడంతో పలువురు విరాళాలు అందజేశారు. అలాగే, ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు సేకరించిన రూ.25వేలను శుక్రవారం నాగేశ్వరరావుకు అందించారు. నాయకులు చేడె వెంకటేశ్వరావు, గుర్రం పూర్ణచందర్‌రావు, చెన్నా బాను, మిరియాల రవి, తెల్లాకుల శ్రీనివాస్, రంగా జనార్దన్, పల్లబోతుల గోపి, బచ్చు వెంకటేశ్వరావు, గుర్రం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

24న కమ్మ సంఘం వనసమారాధన


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మధిర: కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యాన ఈనెల 24న వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు చెరుకూరి నాగార్జున, మల్లాది హనుమంతరావు, కరివేద వెంకటేశ్వరరావు, గద్దం రమేష్ తెలిపారు. ఈసందర్భంగా సుందరయ్యనగర్‌లో శుక్రవారం వారు కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. మండలంలోని కృష్ణాపురం సమీపాన బొప్పన నాగేశ్వరరావు మామిడి తోటలో సమారాధన ఉంటుందని, సత్యనారాయణ స్వామి వ్రతం, సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేసినట్లు తెలపారు. నాయకులు బిక్కి కృష్ణప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, కర్లపూడి వాసు, చెరుకూరి కృష్ణారావు, బెల్లంకొండ రామకోటయ్య పాల్గొన్నారు.

కార్తీకం.. దీపతోరణం!



- ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. దీపాలు వెలిగించిన భక్తులు

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని శుక్రవారం సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించి అర్చకులు తెల్లవారుజాము నుంచే శివలింగాలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, వందలాదిగా చేరుకున్న భక్తులు ఆలయాల్లో వివిధ రూపాల్లో 365 ఒత్తులతో కూడిన దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఇక రాత్రి జ్వాలాతోరణం వెలిగించగా భక్తులు దర్శించుకున్నారు. అలాగే, పలు ఆలయాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


ముదిగొండ : మాధాపురం శివాలయంలో..


చింతకాని : మత్కేపల్లిలో సీతారామచంద్ర స్వామి ఊరేగింపు


జమలాపురం: వెంకటాపురంలో అభిషేకం..


మధిర : మధిర పెద్ద చెరువులో దీపాలతో సత్యనారాయణ


బోనకల్ : ముష్టికుంట్ల శివాలయంలో..


వైరా : పాత శివాలయంలో దీపారాధన చేస్తున్న మహిళలు


సత్తుపల్లి : శివాలయంలో అభిషేకం చేస్తున్న అర్చకులు, భక్తులు


తల్లాడ : శివాలయంలో అభిషేక పూజ చేస్తున్న భక్తులు


ఎర్రుపాలెం : జమలాపురం శ్రీవారి ఆలయంలో కోనేరు చుట్టూ దీపాలు వెలిగిస్తున్న భక్తులు


కొణిజర్ల : శివాలయంలో జ్వాలా తోరణం వెలిగిస్తున్న పూజారి


కొణిజర్ల : లాలాపురం రామాలయంలో శివలింగం ఆకారంలో దీపారాధన


ఏన్కూరు : సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తున్న భక్తులు


కారేపల్లి : పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ప్రభుత్వ హామీలను అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

కల్లూరు: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం నాయకుడు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తెగుళ్ల బాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ రుణమాఫీ చేయడమే కాక రైతు భరోసా చెల్లించాలని, అన్నిరకాల ధాన్యానికి రూ.500 చెల్లించాలన్నారు. ఇంకా రూ.500 గ్యాస్ అందరికీ మంజూరు చేసి, వృద్ధాప్య పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, శీలం సత్యనారాయణరెడ్డి, ముదిగొండ అంజయ్య, తన్నీరు కృష్ణవేణి, దోమతోటి పుల్లయ్య, సామినేని వీరభద్రం, గంపల శ్రీనివాస్, రేసు నాగేశ్వరరావు, రాజులపాటి రాజ, రాములు, నాయుడు చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గేటుకారేపల్లి శివాలయంలో ఎమ్మెల్యే పూజలు


శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్, కుటుంబ సభ్యులు

కారేపల్లి: మండలంలోని గేటుకారేపల్లి బుగ్గవాగు సమీపాన కాకతీయుల కాలం నాటి శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి(శివాలయం) ఆలయంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ కుటుంబ సమేతంగా శుక్రవారం పూజలు చేశారు. తొలుత ఎమ్మెల్యే రాందాస్ – లలిత దంపతులకు పర్సా ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, పర్సా సనత్‌కుమార్ స్వాగతం పలకగా అర్చకులు వలివేటి సురేందర్‌శర్మ ఆధ్వర్యాన పూజలు చేయించారు. కాగా, గేటుకారేపల్లి నుంచి శివాలయం వరకు కి.మీ. మేర తారురోడ్డు, బుగ్గవాగు వద్ద స్నానఘట్టాలు, గేటుకారేపల్లి నుంచి శ్మశానవాటిక వరకు తారురోడ్డు మంజూరు చేయించాలని, ఇల్లెందు నుంచి కారేపల్లి, గేటుకారేపల్లి, కమలాపురం మీదుగా డోర్నకల్ వరకు బస్సు సర్వీసు ఏర్పాటుచేయించాలని ఎమ్మెల్యేకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమాశంకర్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీవీరప్రతాప్, బానోతు రామ్మూర్తి, ఎండీ హనీఫ్, మల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాంబాబు

వైరా: 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయకపోగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు నష్టం జరిగేలా వ్యవహరిస్తున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఆరోపించారు. పాలకుల విధానాలతో లగచర్ల ఘటన చోటుచేసుకుందని తెలిపారు. వైరా శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ విధానంలో ఇకనైనా మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలో అధికారులపై దాడిని తమ సంఘం ఖండిస్తోందని తెలిపారు. అయితే, ఈ ఘటన ఆధారంగా రైతులపై తప్పుడు కేసులు బనాయించడం సరికాదన్నారు. నాయకులు చింత నిప్పు చలపతిరావు, మేడా శరబంధి, పైడిపల్లి సాంబశివరావు, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ


పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

వైరారూరల్: మండలంలోని పుణ్యపురంలో శుక్రవారం అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వాకదాని భూషయ్య – చిట్టెమ్మ దంపతుల కుమారులు పవన్‌కుమార్, మణికంఠ స్వామి ఆధ్వర్యాన పడిపూజ ఏర్పాటుచేయగా నాగరాజు గురుస్వామి, యాదగిరి నాగబ్రహ్మాచార్యులు పూజలు, అభిషేకాలు చేశారు. కోదాడకు చెందిన గజ్జెల శ్రీను బృందం భక్తిగేయాలు ఆకట్టుకున్నాయి.

సభ్యత్వ నమోదుపై అవగాహన

వైరా: వైరాలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. రాష్ట్ర నాయకుడు కనగల సాంబశివరావు, జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ సభ్యత్వం పొందిన వారికి రూ.5 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. నాయకులు చెరుకూరి చలపతిరావు, కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్‌రావు, వరలక్ష్మి, రామయ్య, మధుసూదన్‌రావు, మోత్కూరి వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

'భగీరథ' ఉద్యోగి మృతికి సంతాపం


ముత్తయ్య (ఫైల్)

కొణిజర్ల: కొణిజర్ల మండలం తుమ్మలపల్లికి చెందిన మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్ పోతనబోయిన ముత్తయ్య(55) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. రోజులాగే ఉదయం విధులకు బయలుదేరిన ఆయన గుండెపోటుకు గురికాగా, కుటుంబీకులు ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లేలోగా మృతి చెందినట్లు తెలిపారు. కాగా, ముత్తయ్య మృతిపై మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది సంతాపం ప్రకటించారు.

అభివృద్ధికి చిరునామా.. మంత్రి తుమ్మల


సత్తుపల్లి : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్


వైరా : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్

సత్తుపల్లి: రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివృద్ధికి చిరునామా నిలుస్తున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆమె కేక్ కట్ చేయడంతో పాటు మున్సిపల్ కార్మికులకు నిత్యావసర సరుకులు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, దోమ ఆనంద్‌బాబు, తోట సుజలరాణి, చల్లగుళ్ల నర్సింహారావు, చలసాని సాంబశివరావు, శివవేణు, కూసంపూడి నర్సింహారావు, ఉడతనేని అప్పారావు, చల్లగుండ్ల కృష్ణయ్య, ఎం.డీ.కమల్‌పాషా, గాదె చెన్నారావు, ఎం.డీ. ఫైజుద్దీన్, పద్మజ్యోతిరెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావు, గండ్ర సారధిరెడ్డి పాల్గొన్నారు.

- **వైరా :** స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, శ్రీరామనేని భాస్కర్, పుచ్చకాయల వీరభద్రం, పమ్మి అశోక్, బోళ్ల గంగరావు, పాలేటి నర్సింహరావు, కన్నెగంటి నగేష్, సూర్యదేవర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.
- **కొణిజర్ల:** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కొణిజర్లలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావు, సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి రమేష్ కేక్ కట్ చేయడంతో పాటు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు కమతం నాగేశ్వరరావు, పానుగంటి శ్రీను, కాశిమళ్ల గోపయ్య, దేవర వెంకన్న, పందిళ్ల కృష్ణ పాల్గొన్నారు.
- **తల్లాడ:** తల్లాడలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా పంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు కాపా సుధాకర్, రాయల రాము, డి.వీరారెడ్డి, నర్సింహారావు, దగ్గుల రఘుపతిరెడ్డి, ప్రభాకర్‌రావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, బుద్ధి సాగర్, లచ్చిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, దగ్గుల నాగిరెడ్డి పాల్గొన్నారు.
- **కల్లూరురూరల్ :** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కల్లూరులో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చందర్‌రావు అయ్యప్ప మాలధారులకు అన్నదానం ఏర్పాటుచేయగా నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. మార్కెట్ చైర్మన్ భాగం నీరజదేవితో పాటు కాటేపల్లి రజనీకాంత్, ఎస్.కే.యాకూబ్‌అలీ, శ్రీనాథ్, కుసునూరి బాల, కుంచాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి: సత్తుపల్లిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 8–30నుంచి 10–30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి పట్టణంలోని కళాభారతి రోడ్, అంబేద్కర్‌నగర్, కల్పతరు రోడ్డు, అవని వెంచర్, లలితకుమారి ఆస్పత్రి రోడ్డు, జూపల్లి కంటి ఆస్పత్రి రోడ్డు, రామాలయం రోడ్డు, ఎన్టీఆర్‌నగర్, జలగంనగర్, వాణి విద్యాలయం రోడ్డు, కృషి రోడ్డు, విద్యానగర్ రోడ్డు వాసులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

జన్నారం సబ్‌స్టేషన్ పరిధిలో..

ఏన్కూరు: ఏన్కూరు మండలం జన్నారం సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9నుండి 11 గంటల వరకు విదుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఉమాకాంత్ తెలిపారు. జన్నారం, నూకలంపాడు, శ్రీరామగిరి, ఆరికాయలపాడు, లచ్చగూడెం, కోనాయిపాలెం గ్రామాల్లో సరఫరా ఉండదనే విషయాన్ని స్థానికులు గమనించాలని కోరారు.

వైరా టౌన్–2 ఫీడర్ పరిధిలో..

వైరా: వైరా టౌన్–2 ఫీడర్ పరిధిలోని ఫిషరీ స్ ాలనీ, శాంతినగర్, సంతబ జార్, శారద నర్సింగ్ హోమ్ ఏరియా, ద్వారకానగర్, హనుమాన్ బజార్, బీసీ కాలనీల్లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఏఈ పి.సుందర్‌కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించాలని సూచించారు.

విద్యుత్ ఉద్యోగుల 'పొలంబాట'


మధిర : రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులు


ఎర్రుపాలెం : పొలంబాటలో ఉద్యోగులు..

మధిర: విద్యుత్ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యాన మండలంలోని ఆత్కూరులో శుక్రవారం 'పొలం బాట'ని ర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోటార్లకు కెపాసిటర్ల ఆవశ్యతపై టౌన్ ఏఈ ఎస్.అనిల్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు శ్యామ్, హుస్సేన్, రాజరత్నం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మీనవోలులో...

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలులో శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఈ జి.అనూష రైతులు పంట పొలాల్లో విద్యుత్ మోటార్ల నిర్వహణ సమయాన ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే, కెపాసిటర్లు బిగించుకోవాలని తెలిపారు. ఫోర్‌మేన్ రత్నాకర్, లైన్‌మెన్ వి.నారాయణరెడ్డి, అసిస్టెంట్ లైన్‌మెన్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్‌కే.అఖిల్ పాల్గొన్నారు.

100 పడకల ఆస్పత్రిని ప్రారంభించాలి


ఆస్పత్రి వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

మధిర: మధిరలో నిర్మాణం పూర్తయిన 100 పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానికంగా ర్యాలీ నిర్వహించడంతో పాటు సివిల్ ఆస్పత్రి వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుడు శీలం నర్సింహారావు మాట్లాడుతూ రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన ఆస్పత్రిని ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారగా, పేదలకు మెరుగైన వైద్యం అందడం లేదన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని ఈ ఆస్పత్రిని ఇకనైనా ప్రారంభించి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు మందా సైదులు, పడకంటి మురళి, నాయకులు ఊట్ల శంకర్‌రావు, మధు, పాపినేని రామనరసయ్య, తేలప్రోలు రాధాకృష్ణ, షేక్ ఉద్దండు సాహెబ్, మోహన్‌రావు, వీరాచారి, వెంకటనర్సయ్య, ధనలక్ష్మి, గౌర్రాజు, గంగాధర్, పల్లికంటి వెల్సన్ తదితరులు పాల్గొన్నారు.